PUBLISHED SIMULTANEOUSLY

ఆంధ్రపత్రిక వారపత్రిక

ప్రతి శుక్రవారం కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో రాజకీయ వార్తలతో తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాద్ – మంగళవారం – 16-9-1986 – సంపుటం: 73 – సంచిక

నేడు టీవీలో

మ. 12.45, 4.00 ఉన్నత విద్యా కార్యక్రమం
సా. 6.30 మొహరం కార్యక్రమం
6.56 వ్యవసాయదారుల కార్యక్రమం
7.14 భక్తి గీతాలు
7.19 వయోజన విద్య
7.30 వార్తలు
7.45 త్రివేణి-వాటిక

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 బువియాద్
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 జనవాణి
10.30 పర్యటనవారం-చిత్రం
10.45 ఇంతు ప్రపంచంలోకి యాత్ర
11.15 ముఖ్యవార్తలు

మంత్రివర్గనిర్ణయం

అప్పీలు లేదు; కొత్తకమీషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15:

హైకోర్టు న్యాయ మూర్తుల అభిప్రాయాల దృష్ట్యా వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ల విషయం పరిశీలించడానికి మరొక కొత్త కమిషన్‌ను నియమించాలని రాష్ట్ర మంత్రి వర్గం నేడు నిర్ణయించింది.

మంత్రి వర్గ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు విలేకరులకు ఈ విషయం వెల్లడించారు. సుప్రీంకోర్టు లేక హైకోర్టు ప్రస్తుత రిటైర్డ్ న్యాయ మూర్తితో గాని ఈ కమిషన్‌ను నియమించి, నిర్ణయించిన సమయితమైన వ్యవధిలో నివేదిక ఇవ్వాలని కోరగలమని ఆయన చెప్పారు. కమిషన్ వెనుకబడిన తరగతులకు చెందుతున్న జనాభా నేపథ్యం కూడా జరగగలదని ఆయన తెలిపారు. పరిశీలనాంశాల గురించి ప్రతిపక్షాలతో చర్చిస్తామని విలేకరులు అడగగా వాటిని తర్వాత ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

హైకోర్టు తీర్పులోని అంశాలను, నిపుణుల వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొన్న అనంతరం సవరణ సమితి, సమన్వయ సంగమ పరిషత్‌లతోపాటు వివిధ వర్గాలవారితో ప్రభుత్వం జరిపిన చర్చలతో కుదిరిన ఏకాభిప్రాయాన్నిబట్టి కొత్త కమిషన్‌ను వేశామని ఆయన చెప్పారు.

ఏకాభిప్రాయాన్నిబట్టి హైకోర్టు పుల్ బెంచి తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేస్తే ప్రయోజనం ఉండదని భావించామని తెలిపారు.

హైకోర్టు తీర్పులో- పేర్కొన్న ప్రకారం రిజర్వేషన్లను నిర్ణయించడంలో జనాభా అనేది ముఖ్యమైన అంశమని, ప్రస్తుతం వెనుకబడిన వర్గాలకు సంబంధించిన జనాభా లెక్కలు అచ్చితంగా లేవని చెప్పడంవల్ల సుప్రీంకోర్టుకు వెళితే సమస్య అపరిష్కృతంగా ఉండిపోతుందని భావించామని తెలిపారు. ఇందువల్ల వెనుకబడిన వర్గాల సంక్షేమానికి భంగం కలుగుతుందని, కేసు వీగిపోతే వెనుకబడినవర్గాలకు తీవ్రనష్టం జరగలదని భావించి కొత్త కమీషన్ వేయాలని నిర్ణయం చేసిన సూచనను బట్టి నిర్ణయంతీసుకున్నామని చెప్పారు.

హైకోర్టు లేక సుప్రీంకోర్టుకుచెందిన ప్రస్తుత లేక రిటైర్డు న్యాయమూర్తిని కమిషన్‌కు అధ్యక్షుడిగా నియమించి వెనుకబడినవర్గాలకు చెందిన ఒక ప్రముఖుడిని అందులో సభ్యుడిగా నియమించాలని కూడా నిర్ణయించామని చెప్పారు.

వెనుకబడిన తరగతుల వురోగమనం జాతికి బలాన్నిస్తుందని వారికి సామాజిక పరమైన న్యాయంచేయకపోతే స్వాతంత్ర్యం వలనికి మచ్చగా మిగిలిపోతుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

250 కొత్త బి.సి.హాస్టళ్లు

వెనుకబడిన వర్గాల విద్యార్థుల కోసం కొత్తగా 250 హాస్టళ్లను నిర్మించాలని వి. జి. వృత్తివిద్యా, సాంకేతిక విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు పాకెట్ మనీని 25 నుంచి 40కు పెంచాలని కూడా నిర్ణయం తీసుకున్నామని ముఖ్య మంత్రి చెప్పారు.

ఎస్.సి, ఎస్.టి. విద్యార్థులకు కూడా ఈ హెచ్చింపు వర్తిస్తుంది. విద్యార్థులు నిర్వహించే హాస్టళ్లలో ఉండే 10వేల మంది బి. సి. విద్యార్థులకు స్కాలర్ షిప్పులు మంజూరు చేయాలని రాష్ట్రంలో మారు ప్రాంతాలలో ఒక్కొకటి చొప్పున రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ఒక్కొక్క పాఠశాలలో 2 వేల మంది బి. సి. విద్యార్థుల చొప్పున చేర్చుకుంటారని నాగార్జునసాగర్ (తెలంగాణ) శ్రీశైలం (రాయలసీమ), సింహాచలం, (సర్కార్లు)లలో ఈ పాఠశాలలు ఏర్పాటు చేస్తారని శ్రీ రామారావు చెప్పారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇచ్చేందుకు ఆదాయ పరిమితిని 3,600నుంచి 12 వేల రూపాయలకు పెంచాలని నిర్ణయించినట్లు ప్రకటించారు.

ఇ.బి.సి. విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్పుల ధనం మొత్తాన్ని కోటి 75లక్షల నుంచి 4 కోట్ల రూపాయలకు పెంచాలని కూడా నిర్ణయించామని ప్రకటించారు.

సామాజిక ప్రగతికి దోహదం చేయాలని భావించి ఈ నిర్ణయాలు తీసుకున్నామని ఇది అందరికీ ఆమోద యోగ్యం కాగలదని ఆశిస్తున్నామని ఆయనఅన్నారు.

విద్యార్థుల ఆందోళనలు మాని విద్యాలయాలకు వెళ్లి తమ భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయాలవల్ల వచ్చే పరిణామాన్ని చేజారనీయనని అనంతరం అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకొని పట్టిష్టంగా అమలు జరపాలని అన్నారు.

రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని చర్చలకు వచ్చి ఏకాభిప్రాయ సాధనకు సహకరించినందుకు, రాజకీయ పార్టీలప్రతినిధులకు మేధావులకు, విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్రానికి విజ్ఞప్తి

రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలఎన్నో ఆలోచనలకు గురవుతున్నందువల్ల కేంద్రమే చర్య తీసుకొని జాతీయ ఏకాభిప్రాయ సాధనకు పయత్నించాలనీ ఆయనగట్టిగా విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంలో కేంద్రం అడిగితే రాష్ట్రం నిర్దిష్టమైన ప్రతిపాదనలు పంపగలదని ఆయన చెప్పారు. రిజర్వేషన్లకు సంబంధించి జాతీయ ఏకాభిప్రాయం కావాలని కేంద్రం రాసిన ఉత్తరానికి 1985 మే లోనే మాము జవాబు ఇచ్చామని, కేంద్రం ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకొని ఏకాభిప్రాయాన్ని రూపొందించడం అవసరమని అన్నారు. ఇప్పటికే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో సమస్యలు తలెత్తాయని రేపు మరో రాష్ట్రంలో కూడా తలెత్త వచ్చునని చెప్పారు.

హైకోర్టు తీర్పుపై బి. సి. సంఘం నాయకులు సుప్రీంకోర్టుకు వెళితే రాష్ట్ర ప్రభుత్వం పార్టీగా చేరుతుందా అనే ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానాన్ని దాట వేశారు. ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత మన సమగ్రాన్ని పరిశీలిస్తాం అని మాత్రం చెప్పారు.

(శేష పేజీ చూడుడు)

కల్లిదోస్కోపు

వరుగెత్తటం ప్రాక్టీసు చేస్తున్నానోయ్!- బస్సులు ఎక్కటానికి.. లాటీ ఛార్జి జేస్తున్నప్పుడు.... పులులు కనపడినప్పుడు- పనికొస్తుందని!

'చేతక్' హెలికాప్టర్ కూలి 5 గురి మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:

సైన్యానికి చెందిన పర్యవేక్షక హెలికాప్టర్ "చేతక్" నేటి ఉదయం చండీగఢ్‌కు 20 కిలోమీటర్లలోని చనాగ్రామ సమీపంలోని పొలాల్లో కూలిపోయింది. పరిసరాలలో అందులోని పైలట్ కెప్టెన్ క్యామ్. కోప్రైలట్ కెప్టెన్ నిబల్. ముగ్గురు ఏరోస్పేస్ టెక్నిషియన్లు మరణించారు.

కిడ్నాప్‌చేసి కటకటాలు లెక్కబెడుతున్న కుర్రాళ్ళు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15:

త్రైమాసినిమాలు చూసిచూసి, డిటెక్టివ్ నవలలు బాగా వొంటబట్టించుకొని డబ్బు సంపాదిద్దామనుకున్న ముగ్గురు కుర్రాళ్ళు ఒక అరేళ్ళ పిల్లాడ్ని కిడ్నాప్ చేసి పోలీసుల చేతికిచిక్కిపోయారు.

శివశంకర్, కోటేశ్వరరావు, వెంకటరమణ అనే ముగ్గురు కుర్రాళ్ళు మోటార్ సైకిల్‌పై వచ్చి సంజీవరెడ్డినగర్ ప్రాంతంలో ఉదయభాను అనే అబ్బాయిని శనివారంనాడు కిడ్నాప్‌చేసి తీసుకెళ్ళారు.

విరిచేతిలో చిక్కిన ఉదయ భాను సెయింట్ ఆల్బన్స్ హైస్కూల్ విద్యార్థి అనీ, ఇతని తండ్రి రహమత్‌నగర్‌లో మంచి ప్రాక్టీసున్న బార్డడ్ అకౌంటెంట్ విద్వత్సు అని తెలిసే దుండగులు కిడ్నాప్ చేసి వనస్థలిపురంలోవున్న ఒకచిన్నపాటి గడిలో దాచేశారు.

తర్వాత వీరు ఒక అజ్ఞాత వ్యక్తిచే శ్రీ విద్వత్సుకు ఒక లేఖ పంపించారు. 30వేలు ఇస్తే పిల్లాడిని అప్పగిస్తామని తెలియపరిచారు.

విషయం తెలిసిన సంజీవరెడ్డినగర్ పోలీస్ సబిన్‌స్పెక్టర్లు శ్రీ మిశ్రా, శ్రీరాజ రహస్యంగా వనస్థలిపురానికి వెళ్ళి పిల్లవాడిని చేజిక్కించుకొని నిందితులని అరెస్టు చేశారు.

త్యాగానికి ప్రతీక మొహరం: ఎన్టీ ఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 15:

మొహరం త్యాగ సేవా భావాలకు ప్రతీక అని ముఖ్యమంత్రి శ్రీ రామారావు తమ సందేశంలో పేర్కొన్నారు.

లక్ష్యసాధనలో త్యాగం అవసరాన్ని మొహరం వెల్లడిస్తుందని, యీ సందర్భంగా త్యాగశీలం, విధి నిర్వహణ, స్వచ్ఛత, సేవా భావాలకు పురస్కారం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

6 గురి దుర్మరణం

బెంగుళూరు, సెప్టెంబర్ 15:

నిలిచి వున్న ఒక వారీతో వ్యాన్ ఢీకొన్న పరిణామంగా వ్యాన్ డ్రైయివరు, క్లీనరు సహా ఆరుగురు చనిపోయారు.

సహాయ చర్య కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 15:

ఇటీవల వరదల వల్ల మొత్తం 1676 కోట్ల రూపాయల నిష్టం సంభవించిందని సహాయక చర్యలకు 1186 కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి వివేదిక పంపింది.

వివేదిక వివరాల గురించి ముఖ్య మంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు విలేకరులకు వెల్లడించారు.

సుమారు 40లక్షల హెక్టార్‌లలో పంట పూర్తిగా ధ్వంసమైందని వివేదికలో తెలిపారు.

ప్రత్యక్ష నష్టం 1676 కోట్ల రూపాయలు ఉండగా పరోక్షంగా జరిగిన నష్టం మరింత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు.

వరదలవల్ల తూర్పు పశ్చిమ గోదావరి కృష్ణా, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, జిల్లాలు, భారీవర్షాల వల్ల శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు నష్టం జరిగిందని వివరించారు.

1986-87 వంటకాలానికి ప్రణాళిక పనిపదకానికి కేటాయించే 10 లక్షల ఉన్నుల రియ్యంకాక రాష్ట్రానికి అదనంగా 5లక్షల టన్నుల రియ్యం విడుదల చేయాలని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వరదనష్టపరిహారాలను పూర్తి చేయడానికి సహాయం ఇవ్వాలని కోరారు ఇంధ్లు, ఇతర సివిల్‌పనుల నిర్మాణానికి లక్షలన్నుల రేపీ సిమెంటును, వచ్చే మూడునెలలకు నెలకు 10వేల టిప్పర్ల కిరోసిన్‌ను, అదనంగా నెలకు 5 వేల టన్నుల పామోలిన్‌నూనెను కేటాయించాలని రాష్ట్రం కోరింది.

పంట నష్టాన్ని అంచనా వేసి ప్రత్యేక పరిహారం చెల్లింపునకు విధానంలో మార్పులు తేవాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించడానికి ఉపాధి పథకాన్ని విస్తరించాలని కోరారు.

పూర్తి గ్రాంటు ఇవ్వాలి

రాష్ట్రం గత దశాబ్దకాలంగా ఇంచుమించు ప్రతియేట ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటున్నదని, ఇటీవల వచ్చిన వరదల తీవ్రతదృష్ట్యా ఆదుకునే వచ్చే వరదలుగా గుర్తించి నూటికి నూరు శాతం గ్రాంటు ఇవ్వాలని రాష్ట్రం డిమాండ్ చేసింది.

వరదల ప్రమాదాన్ని గుర్తించేందుకు వాతావరణ విభాగాన్ని పటిష్టం చేసి ముందుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించడం, కమ్యూనికేషన్ల సౌకర్యాన్ని మెరుగు పరచడం వరద రక్షణ పెట్టర్లను నిర్మించడం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు.

19 నుండి 21 వరకు కేంద్ర బృందం పర్యటన

రాష్ట్రంలో వరదలకు గురైన ప్రాంతాలలో కేంద్రబృందం, ఈనెల 18వ తేదీనుంచి 21వ తేదీవరకు పర్యటిస్తుంది.

ఈ బృందం మూడుగ్రూపులుగా విడిపోయి వరదప్రాంతాలలో పర్యటన జరుపుతుంది.

హెలికాప్టర్ గువ్వల కుంట్లలో కూలి

హెలికాప్టర్ శేడీ వద్దకు పట్టిన గోదావరి పరివాహక వ్యాధి పట్టిస్తుంది. మిగతా రెండు సెప్టెంబర్ 15: అదే రోజు హైదరాబాద్‌ను, ఖమ్మంకూడు జిల్లాలు నిజామాబాద్, వరంగల్, భద్రాచలం, అతిసారవ్యాధి నల్గొండలో పర్యటిస్తాయి. ప్రబలిందాడు.

మోటారు సైకిల్‌ను జీందా నడిపాడు

పూజే, సెప్టెంబరు 15:

జనరల్ వైద్య పర్యవేక్షణ సమయంలో వుపయోగించిన ఎర్రని ఇండ్ సుజికి మోటారు సైకిలును, అప్పుడు ప్రముఖ తీవ్రవాది హరిజిందర్ సింగ్ ఎలియాస్ జీందా స్వయంగా నడుపాడని వెల్లడయింది.

జీందా మోటారు సైకిలును నడుపుతుండగా వెనక కూర్చున్న సుఖదేవ్‌సింగ్ ఎలియాస్ సుఖ జనరల్ వైద్యపై కూడా తూటాలు కాల్చాడు.

ఈ నెల 7వ తేదీ అరెస్టయిన తీవ్రవాదులు సుఖదేవ్, బిర్కీర్‌సింగ్‌లను ప్రశ్నించగా యీ విషయాలు తెలిశాయి. వాడు కాంగ్రెస్ (ఐ) ఎం.పి. లలిత్‌మాకెన్‌తో పాటు 25 మంది హత్యలకు, బాంబాయి, ఢిల్లీ, అహమ్మదాబాద్, పూజేలో బాంబు దాడులకు తామే బాధ్యులమని చెప్పినట్లు సి.బి.ఐ. వర్గాలు వెల్లడించాయి.

పంజాబ్ వెలుపల తీవ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న 10 మంది సభ్యుల మదురాసింగ్ బృందంలో జీందా తృతీయ శ్రేణి సభ్యుడని భావిస్తున్నారు.

అణుశక్తి సహకార ఒప్పందంపై చైనా, పాక్. సంతకాలు

పీకింగ్, సెప్టెంబరు 15:

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించు కోవడంలో సహకారం నిమిత్తం పాకిస్తాన్, చైనా ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ముందుగా ప్రకటించకుండా యుద్ధానికు దిగుతున్న పాకిస్తాన్ విధేయాంగ మంత్రి శ్రీ వహాజ్జాదం, చైనా శాస్త్ర, సాంకేతిక కమీషన్ మంత్రి శ్రీ సాంగ్ జియాన్ యీ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఆ సమయంలో చైనా ప్రధాని శ్రీ యావో జియాంగ్, పాకిస్తాన్ అణుశక్తి కమీషన్ అధ్యక్షుడు శ్రీ మునీర్ ఖాన్ కూడా వున్నారు.

తమ ప్రజల సంక్షేమం, సౌభాగ్యం కోసం అణుశక్తిని శాంతియుత ప్రయోజనాల నిమిత్తం వినియోగించుకోవటంలో యిరుదేశాలూ సహకరించుకోవాలని యీ ఒప్పందంలో భావించారు.

అంతర్జాతీయ అణుశక్తి సంస్థలో సభ్యదేశాలైన చైనా, పాకిస్తాన్ యీ రంగంలో తమ సహకార పథకాలను అంతర్జాతీయ సంప్రదాయం ప్రకారం సంస్థ రక్షణలో వుంచుతాయని ఈ ఒప్పందం పేర్కొంది.

పోలీసు కాల్పులలో ఇద్దరికి గాయాలు

బరోడా, సెప్టెంబర్ 15:

కొయాలిపాలియా పతేపూరా ప్రాంతంలో రాళ్ళు దువ్వుకుంటున్న రెండు వర్గాలవారిని చెదరగొట్టటానికి పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు గాయపడ్డారు.

పూర్వకారణం తెలియలేదు. పరిస్థితి ఉద్రిక్తంగా వున్నప్పటికీ అదుపులోనే వుందని అధికారులు తెలిపారు.

న్యాయస్థానాన్ని కించపరచినందుకు కోర్టు ధిక్కార అభియోగం

(రీగల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, సెప్టెంబర్ 15:

న్యాయస్థానం అధికారాన్ని కించపరచే విధంగానూ, అవప్రదపాలు చేసే విధంగానూ ప్రకటన చేసిన ఆంధ్రప్రదేశ్ రిజర్వేషన్ పరిరక్షణ సంస్థ కార్యనిర్వాహక కన్వీనర్ డా॥ నీలకంఠేశ్వరావు ఆ ప్రకటనను 15వ తేదీ పేపర్లో ప్రకటించిన "ది హిందూ" పత్రిక పబ్లిషర్స్, ప్రింటర్, చీఫ్ రిపోర్టర్, స్టాఫ్ రిపోర్టర్‌లు కోర్టు ధిక్కారం చేసినందుకు రాష్ట్ర హైకోర్టు దర్శనం నోటీసులు జారీ చేసింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె భాస్కరన్, న్యాయమూర్తి శ్రీ ఎ.లక్ష్మణ రావులో కూడిన ధర్మాసనం "వెనుకబడిన తరగతుల జనాభా లెక్కల సేకరణకు డిమాండ్" అనే హెడ్డింగుతో ప్రచురించబడిన డా॥ నీలకంఠేశ్వరరావు ప్రకటన న్యాయ నిర్వాహణలో జోక్యం కలిగించేదిగా వుందనీ అభిప్రాయపడింది.

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ పెంచుతూ ప్రభుత్వం చేసిన ఉత్తర్వును కొట్టివేస్తూ రాష్ట్ర హైకోర్టు ఫుల్ బెంచ్ యిచ్చిన తీర్పు తిరస్కార, ప్రతిషేధ పోరణిలో వుందని డా॥ నీలకంఠేశ్వరరావు తమ ప్రకటనలో వ్యాఖ్యానించారు.

అంతేకాక ముఖ్యమంత్రిగడ్డిబొమ్మనూ తీర్పులుయిచ్చిన ముగ్గురు న్యాయమూర్తులు గడ్డి బొమ్మలనూ హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయటానికి, 19న శేడీన కోటి నుంచి పటిపాలయంవరకూ మౌనంగా ఊరేగింపు జరుపటానికీ సంస్థ నిర్ణయించిందని కూడ డా॥ నీలకంఠేశ్వరరావు తమ ప్రకటనలో వెల్లడించారు.

సంస్థ ఈ ఊరేగింపును జరుపకుండానూ, గడ్డి బొమ్మలను నిమజ్జనం చేయకుండానూ నిరోధిస్తూ హైకోర్టుధర్మాసనం సోమవారం నాడు ఇంజంక్షన్ జారీ చేసింది. ఈ ఇంజంక్షన్‌నుఅమలు జరపవలసిందిగా ప్రిన్సిపల్ హోంసెక్రటరీనీ, పోలీసు డైరెక్టర్ జనరల్‌ను, హైదరాబాద్ పోలీసు కమీషనర్‌ను ఆదేశించింది.

కోర్టు ధిక్కారం నేరారోపణకు సమాధానం చెప్పుకోవటానికి అక్టోబర్ 14న కోర్టుకు స్వయంగా హాజరు కావలసిందిగా డా॥ నీలకంఠేశ్వర రావునూ, హిందూ పత్రిక స్టాఫ్ రిపోర్టర్‌ను ధర్మాసనం ఆదేశించింది.

అయితే హిందూ-పబ్లిషర్ శ్రీ రంగరాజన్, ప్రింటర్ శ్రీ రంగస్వామి, చీఫ్ రిపోర్టర్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ లు స్వయంగాకాక తమ న్యాయవాదుల ద్వారా హాజరు కావటానికి ధర్మాసనం అనుమతి యిచ్చింది.

6గురు ఉగ్రవాదుల అరెస్టు

చండీగఢ్, సెప్టెంబర్, 15:

పంజాబుపోలీసులు, భద్రతాదళంవారు మరో ఆరుగురు పెరరిస్టులను అరెస్టు చేశారు. గత 24 గంటలలో రాష్ట్రంలో ఎలాంటి సంఘటన జరగలేదు.

ముక్తసర్‌బస్సుసంఘటన నిందితులతో సంబంధం వున్నట్లు అనుమానించబడిన ఐదుగురు ఉగ్రవాదులను పోలీసులు అరెస్టుచేశారు. వారిపేర్లు రంజిత్‌సింగ్ అనేఎమీ, నాపేందర్‌సింగ్ అనే సుఖి, గుర్మీర్ సింగ్ అనే బూటాసింగ్ స్వరన్‌సింగ్, రాజేంద్రసింగ్ అనేడింపి, ఈవివరాలు డి.ఐ.జి. శ్రీ ధర్మసింగ్, మోహి చెప్పారు.

రాష్ట్రంలో 14చోట్ల పెద్ద ఎత్తున కాల్పులు జరిపిన పెరరిస్టులందరినీ అరెస్టు చేసినట్లు డి. జి. పి. శ్రీ రిబీరో చెప్పారు. 'ఏ' తరగతి తీవ్రవాదులు 38 మందిలో 14 మందిని పోలీసులు అరెస్టు చేయడమో లేదా తుపడమో జరిగిందని, ప్లస్ 'బి' తరగతికి చెందిన 112 మందిలో 8 మందిని హత మార్చి 48 మందిని అరెస్టు చేశారని ఆయన చెప్పారు. ఈ ఏడాది మొదటి 8 నెలల్లో పోలీసులు 53 మంది పెరరిస్టులను తంపారని, 906 మందిని అరెస్టు చేశారని. పెరరిస్టులు 216మంది పౌరులను తంపారనిఅన్నారు.

నేడు అరెస్టు చేసిన 6 మంది పెరరిస్టులకు యిటీవల పట్టుబడిన కార్పేషేసింగ్ కోహార్‌తో సంబంధాలు వున్నాయ వీరి నుండి పెద్ద ఎత్తున మందు గుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

'ప్రభంజనం'కు అవరోధం వస్తే, బాధ్యత ప్రభుత్వానిదే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 15

పద్మాలయా స్టూడియోవారు నిర్మించిన 'నా పిలుపే ప్రభంజనం' చిత్ర ప్రదర్శనకు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు గానీ, వారి అనుచరులు గానీ అవరోధం కలిగిస్తే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వుంటుందని పద్మాలయా స్టూడియో చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పి.వి. రమణయ్య హెచ్చరించారు.

విన్న కిషోర్‌థియేటర్, రాజాడీలక్స్ థియేటర్‌లలో ఈ సినిమా ప్రదర్శించే సమయాన శాసన సభ్యుడు శ్రీపతిరాజేశ్వర్. కార్పొరేటర్లు శ్రీమతి మాతర్ల పద్మజ. శ్రీ గోపాల్. శ్రీమదర్శన్ తమ అనుచరులతో వచ్చి దాడిచేసి ప్రదర్శనకు అంతరాయం కలిగించారని శ్రీరమణయ్య శ్రీ విరించిన్ పేర్కొన్నారు. ఈ విషయమై వెంటనే నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగానే రక్షణ కల్పించారని వారు చెబుతూ కృష్ణనటించిన ఈసినిమాను ఆపకపోతే రీళ్ళను కాల్చి వేస్తామని, థియేటర్లను ధ్వంసం చేస్తామని శ్రీ రాజేశ్వర్ బెదిరించినట్లు తెలిపారు.

హీరో కృష్ణ నటించి, సమర్పించిన "నా పిలుపే ప్రభంజనం" చిత్రం ఎవరినీటుడ్డేశించి తీసిన చిత్రం కాదనీ, అది కేవలం ఒక రాజకీయ చిత్రమేననీ, అటువంటప్పుడు తెలుగుదేశం పద్దతుదాడ్లు చిత్రప్రదర్శనకు అడ్డు తగలాలని ప్రయత్నించడంలో అర్థంలేదని ఇంటర్నేషనల్ కృష్ణసేన ప్రెసిడెంట్ శ్రీ పి.సుధాకర్, చైర్మన్ శ్రీ ఎస్.ఎన్. రమేశ్ నేడొక ప్రకటనలో తెలిపారు.

ఇటువంటి రాజకీయ చిత్రాలు లోగడ చాలావచ్చినప్పటికీ, అప్పుడు ఏగొడవలు చేయని తెలుగుదేశం పద్దతు దాడులు ఈ చిత్రప్రదర్శనకు అడ్డుతగులుతున్నారంటే గమ్మడి కాయల దొంగల సామెతను గుర్తుచేస్తున్నదని ఆప్రకటనలో వారు పేర్కొన్నారు.

ఈ చిత్రదర్శనకు తెలుగుదేశం వారు ఎటువంటి ఆటంకం కలిగించినా భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని కృష్ణ అభిమానులు తంపుకాము హెచ్చరిస్తున్నట్లు వారా ప్రకటనలో తెలిపారు.

"నా పిలుపే ప్రభంజనం" ప్రదర్శించే థియేటర్ల వద్ద తెలుగుదేశం శాసన సభ్యులు, కార్పొరేటర్లు పార్టీ కార్యకర్తలు ఆలజడి సృష్టించడం ప్రజాస్వామ్య ప్రభుత్వానికి తగదని, అది గూండా రాజ్యలక్షణమని అఖిల భారత కృష్ణసేన అధ్యక్షులు శ్రీ పి. హెచ్. సుదర్శన్ నేడొక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

'నా పిలుపే ప్రభంజనం' చిత్రంలోని పాత్రలు శ్రీ ఎన్. టి. రామారావును అయన కుటుంబాన్ని అనుకరించేటట్లు ఉన్నాయని తెలుగుదేశం కార్యకర్తలు విమర్శిస్తున్నారు కదా? తమ పార్టీ ప్రభుత్వం ఆ చిత్ర కథలాగే నడుస్తున్నదని వారు ఒప్పుకుంటారా? అని కృష్ణయువ సేన కార్యదర్శి శ్రీ కె.శివకుమార్ నేడొక పత్రికా ప్రకటనలో ప్రశ్నించారు.

గమనిక

ఖమ్మం జిల్లా అనుబంధం 17-9-86 వ తేదీ సంచికతో వెలువడుతుంది.

[సం]

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుచున్నది.
సూపర్‌స్టార్ కృష్ణ నటించిన గొప్ప రాజకీయ సంచలన చిత్రం.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938–1972.

ఒకరేయని యొనరించిన నరవర యధ్వరయము తవ మనలంబునకగు దా
కాశులకు నని సేయకునికి పశాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. భాద్రపద మాస శు. త్రయోదశి: మధ్యాహ్నం వరకు తరువాత చతుర్దశి.

1986వ సం. సెప్టెంబరు 16 : మంగళవారం కృష్ణ పంచమి ఉదయం 7 గం॥ వరకు తరువాత షష్ఠి.
కనిష్ఠ : వ. 8.32. వర్జ్యం : రా. 10.32 మొదలు 12 వరకు. యమ దిందనలు ఈ వివరాలకు క్రింద ఈ విషయ కొందర్నొక్కడు.

1986వ సం. సెప్టెంబరు 17: బుధవారం
వ. 2.51 వర్జ్యం : రా. 9.12 మొదలు 10.44 వరకు. దుర్ముహూర్తం : ఉ. 11.36 నుండి 12.24 వరకు.

శ్రీ క్షయనామసం. భాద్రపద మాసం. తిథి: పంచమి మంగళవారం నక్షత్రం: పూర్వాషాఢ

91/3	ఖమ్మం పట్టణం	దాడిపిశం s/o రామదాసు అడబోయిన s/o వెంకయ్య	6.15	1 బాటి 3 బాటిచెట్లు
98/2	"	మీసాల రామయ్య	0.02	—
87/2	"	కట్టి బుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	0.05	—
89/2	"	కట్టబుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	0.34	బాటిబొంద
88/2A	"	కట్టబుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	0.37	—
88/2B	"	కట్టబుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	0.19	—
83/2A	"	కట్టవెంకయ్య s/o రామచంద్రయ్య	0.28	8 బాటిచెట్లు
83/2B	"	కట్టమల్లయ్య s/o రామచంద్రయ్య	0.04	—
85/3A	"	కట్టబుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	0.03	1 బాటి, కరంటు మోటారుగది
85/3B	"	కట్టబుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	0.03	—
85/3C	"	కట్టబుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	2.15	—
85/3D	"	కట్టబుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	0.12	—
165	"	కట్టబుచ్చాలు s/o పిచ్చయ్య కట్టరామయ్య s/o రామచంద్రయ్య కట్టసాంబయ్య s/o మల్లయ్య కట్టచిన్నవెంకటయ్య s/o రామలింగయ్య	0.03	—
82/2A	"	మీసాలలక్ష్మయ్య s/o అన్నయ్య మీసాల వెంకయ్య s/o రామయ్య	2.31	10 బాటిచెట్లు
82/2B	"	మీసాల రామయ్య s/o శివయ్య	1.30	11 బాటిచెట్లు
82/2C	"	మీసాలపరోజిని w/o రామచంద్రయ్య	0.08	—
164/2	"	పాగు పెద్దయ్య s/o వీరయ్య పాగు రామచంద్ర s/o వీరయ్య	1.32	—
166/2A	"	పాగు పెద్దయ్య s/o లేరయ్య పాగు రామచంద్ర s/o వీరయ్య	2.34	—
166/2B	"	కట్ట ఎల్లయ్య s/o పిచ్చయ్య	1.37	—
166/2C	"	వందనపు లింగయ్య s/o వెంకయ్య	1.10	—
167/2A	"	బొల్లంచిన్నమారయ్య s/o తిర్పతయ్య	0.15	
167/2B	"	బొల్లంపుల్లయ్య s/o తుజంగయ్య	0.13	
167/2D	"	బొల్లం రామయ్య s/o గోపయ్య	0.19	7 బాటిచెట్లు
167/2C	"	బొల్లంచిన్నమల్లయ్య s/o గోపయ్య	0.16	17 బాటిచెట్లు
167/2E	"	బొల్లం కవరయ్య s/o గోపయ్య	0.23	14 బాటిచెట్లు
167/2F	"	కందనపు లక్ష్మయ్య s/o లింగయ్య	2.03	28 బాటిచెట్లు
173/2A	"	కట్ట ఎల్లయ్య s/o పిచ్చయ్య	0.33½	16 బాటిచెట్లు
173/2B	"	కట్టలింగయ్య s/o రామయ్య	0.25¾	—
173/2C	"	కట్టసత్తయ్య s/o పిచ్చయ్య	0.30	21 బాటిచెట్లు
174/2A	"	కట్టఎల్లయ్య s/o పిచ్చయ్య	0.09	7 బాటిచెట్లు
174/2B	"	కట్టలింగయ్య s/o రామయ్య	0.05	—
174/2C	"	కట్టసత్తయ్య s/o పిచ్చయ్య	0.05	—
174/2D	"	కట్ట లచ్చయ్య s/o పిచ్చయ్య	0.06	—
174/2E	"	కట్ట చంద్రయ్య s/o పిచ్చయ్య	0.15	—
175/2A	"	మల్లం రాములు s/o గోపయ్య	0.16	25 బాటిచెట్లు
175/2B	"	బొల్లం లచయ్య s/o గోపయ్య	0.14	—
175/2C	"	బొల్లంచిన్నమల్లయ్య s/o గోపయ్య	0.02	—
175/2D	"	బొల్లంలింగయ్య s/o సర్పింహ్మ	2.17	—
175/2E	"	బొల్లంకవకయ్య s/o గోపయ్య	0.10½	—
175/2F	"	బొల్లం రాములు s/o గోపయ్య	0.19½	—
175/2G	"	బొల్లం లచయ్య s/o గోపయ్య	0.07½	—
175/2H	"	బొల్లంచిన్నమల్లయ్య s/o గంపయ్య	0.1¾	—
176/2A	"	బొల్లం అంజయ్య s/o సర్పింహ	2.05	—

విద్యార్థులకు సాంబా

క్రీడాలలో విద్యార్థి నైతికంగా. మానసికంగా, భావ నిర్మాణ రీత్యా. మేధస్సును ప్రేరేపిస్తూ ఎదుగుతాడు. అధ్యయనంతోపాటు వ్యక్తిత్వం కూడా ఏర్పరచు కొంటాడు. ఇటు వంటి కార్యక్రమాలను ఏర్పరచడానికి కోవడానికి కళాశాలలో తగు వసతులు ఏర్పాటు చేయడం, సహ ... అధిక ... మూతితో విద్యార్థుల ... అధిక ... శంపు చే ... యిస్తు ... అధ్యాయ ... గ్రామం ... కళాశాల ... ప్రేరేపించు ... ఒప్పందం ... మంత్రి ఒప్పందం ... ఉండాలి.

కళాశాల ప్రిన్సిపాల్ తనను తాను పెట్టాలనికి విరాళ విర్వహణలో ... ఒక పనిలో ... అయిన చిత్తశుద్ధితో సారస్వత ... తగులు ... అనే ఆసుమానం కలుగుతోంది" నిన్న ... అవిష్కరణ ఇక్కడి "ఓపెన్ కాంపిటేషన్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్" నా ... రు శ్రీ ఎన్. బాలకృష్ణంరాజు పేర్కొన్నాడు.

ఉద్యమం విరమించ వద్దాం అనే తద్వారా తమకు ముఖ్యమంత్రికి పంచే సంతకాలు చేసిన ఒప్పందం ప్రతి విద్యార్థులకి ఇచ్చి పుండేవారని భావిస్తున్నాను. అని అయిన అన్నాడు. ముఖ్యమంత్రిని హైదరాబాద్‌లో కలిసిన విద్యార్థి నాయకులు తొందరపాటుతో వ్యవహరించినట్లు వివిధ విద్యార్థి నాయకులమధ్య సమన్వయం లోపించినట్లు భావించడానికి ఈ సంఘటనలు దారితీస్తున్నాయి అని అయిన అన్నారు.

ఇప్పటి వరకూ శాంతియుతంగా సాగిన విద్యార్థి ఉద్యమం రేపు తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. అప్పుడు ఈ పరి ణామాలకి ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుంది అని శ్రీ బాలకృష్ణం తన ప్రకటనలో తెలియచేశారు.

త్రిపుర తీవ్రవాదుల దాడిలో ఆరుగురు పోలీసుల మృతి

అగర్తలా, సెప్టెంబరు 15

ఇక్కడికి వందకిలోమీటర్లదూరంలోని కర్నమురిహిరా వద్ద 'త్రిపుర నేషనల్ వాలంటీర్స్' సంస్థకు చెందిన తీవ్రవాదులు జరిపిన దాడిలో జీపులో ప్రయాణిస్తున్న ఆరుగురు పోలీసులు ఒక సాధారణ పౌరుడు మరణించారు.

మరణించినవారు త్రిపుర సాయుధ పోలీసు బెటాలియన్‌కు చెందిన ఉద్యోగులు మరో నలుగురు పోలీసులు జాడతెలియడం లేదని వార్తలందాయి.

జీపు రోడ్డుమలుపు తిరుగుతుండగా 20మంది అతివాదులు రైఫిల్‌మెషన్‌గన్స్‌తో రైఫిల్స్‌తో కాల్పులు జరిపారు. ఒక్క త్రియవరు మాత్రమే తీవ్రమయినగాయాలు తగిలి కూడా తప్పించుకున్నాడు.

త్రిపుర తీవ్రవాదుల దాడులలో ఈ ఏడాదిఇప్పటివరకు 45మంది మరణించారు.

176/2A	"	బొల్లంరాములు s/o గోపయ్య	0.24½	—
176/2B	"	బొల్లం కనకయ్య s/o గోపయ్య	0.8½	—
176/2C	"	బొల్లం లచ్చయ్య s/o గోపయ్య	0.10	—
176/2D	"	బొల్లంచిన్నపుల్లయ్య s/o గోపయ్య	0.04	—
176/2F	"	బొల్లం కవకయ్య s/o గోపయ్య	0.32	—
176/2G	"	బొల్లం పుల్లయ్య s/o లింగయ్య	0.07	—
177/3A	"	బొల్లంకవకయ్య s/o గోపయ్య	0.24½	60 బాటిచెట్లు
177/3B	"	బొల్లంరాములు s/o గోపయ్య	0.26	—
177/3C	"	బొల్లం లచ్చయ్య s/o గోపయ్య	0.18½	—
177/3D	"	బొల్లం చిన్నమల్లయ్య s/o గోపయ్య	1.00	—
177/3E	"	బొల్లం పుల్లయ్య s/o తుజంగయ్య	0.23	20 బాటిచెట్లు
177/3F	"	బొల్లంపుద్దమారయ్య s/o తిర్పతయ్య	0.06	—
178/2	"	పోలెబోగవంతయ్య s/o యిద్దయ్య	0.10	—
180/2A	"	గిన్నె భల్లిరామయ్య s/o సుత్తయ్య	3.24	129 బాటిచెట్లు 1 బాటిబొంద
180/2B	"	మందడి నారాయణరెడ్డి s/o తంగారెడ్డి మందడి సుదాకర్‌రెడ్డి s/o పిచ్చిరెడ్డి	0.06	10 బాటిచెట్లు
179/2A	"	పోలెమల్లయ్య s/o పెద్దయల్లయ్య పోలె వెంకయ్య పోలె కేశయ్య పోలె దర్శయ్య	0.04	—
179/2B	"	పోలె వరమేశం s/o యిద్దయ్య	0.23	86 బాటిచెట్లు 65 బత్తాయి చెట్లు
179/2C	"	పోలె దర్శయ్య s/o దుర్గయ్య	0.20	53 బాటిచెట్లు 50 బత్తాయి చెట్లు
181/2A	"	మందడి నారాయణరెడ్డి s/o తంగారెడ్డి మందడి సుదాకర్‌రెడ్డి s/o పిచ్చిరెడ్డి	1.13	—
181/2B	"	గన్నవల్లి రామయ్య s/o సుత్తయ్య	0.35	—
182/2	"	మందడి నారాయణరెడ్డి s/o తంగారెడ్డి మందడిసుదాకర్‌రెడ్డి s/o పిచ్చిరెడ్డి	0.27	—
183/3A	"	పోలె కేశయ్య s/o యల్లయ్య పోలె పెద్దయ్య s/o యిద్దయ్య	0.06	1/2 —
183/3B	"	పోలె భగవంతయ్య s/o యిద్దయ్య పోలె సుత్తయ్య s/o దుర్గయ్య పోలె కేశయ్య s/o యల్లయ్య పోలె పెద్దయ్య s/o యిద్దయ్య పోలె వెంకయ్య s/o రామయ్య పోలె మల్లయ్య s/o పెద్ద పుల్లయ్య	20.1	—
183/3A	"	—do—	0.07	1/2 —
183/3C	"	—do—	3.03	—
183/3E	"	—do—	0.06	1 బాటిగలదు 1 కరంటు మోటారు గది 51 బాటిచెట్లు
184	అప్పిచర్ల	పోలె కేశయ్య s/o యల్లయ్య పోలె పెద్దయ్య s/o యల్లయ్య పోలె భగవంతయ్య s/o యిద్దయ్య పోలె పరమేశం	0.19	1 బావిగలదు 26 బాటిచెట్లు
185/3A	"	పోలె వెంకయ్య s/o రామయ్య	0.18	1/2 —
185/3B	"	పోలెచిన్నమల్లయ్య s/o పెద్దమల్లయ్య	2.18	48 బాటిచెట్లు
185/3C	"	పోలె వెంకయ్య s/o రామయ్య	1.24	2 బాటిచెట్లు
185/3D	"	పోలె సుత్తయ్య s/o దుర్గయ్య	0.19	1/2 —
185/3E	"	పోలె కేశయ్య s/o పుల్లయ్య పోలె పెద్దయ్య s/o యిద్దయ్య	1.35	10 బాటిచెట్లు
185/3AF	"	పోలె వెంకయ్య s/o రామయ్య	0.14	1 బాటిచెట్లు
185/3G	"	పోలె భగవంతు s/o యిద్దయ్య పోలె పుల్లయ్య s/o పెద్దమల్లయ్య పోలె వెంకయ్య s/o రామయ్య పోలె కేశయ్య s/o యల్లయ్య	0.32	

మొత్తము 68.23 గంటలు

[సం] ఓ ప్రభాకరశాస్త్రి
ప్రభుత్వ సహాయ కార్యదర్శి

తెలుగు సమాచారం CIPR No. 2940/Adl/C2/86

సమితికి విరాళం: కోత తగ్గింపుకు అమెరికా యోచన

న్యూయార్క్, సెప్టెంబర్ 15 :

ఐక్యరాజ్య సమితికి తాను ఇచ్చే విరాళంలో విధించిన కోతను కొంతమేరకు తొలగించాలని అమెరికా ప్రభుత్వం తలపెట్టింది. రీగన్ ప్రభుత్వం విధించిన కోతవల్ల ఐక్యరాజ్యసమితి ఆర్థిక పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా తయారైంది. రీగన్ ప్రభుత్వం తీవ్ర విమర్శలకు గురైంది.

రీగన్ ప్రభుత్వం పునరాలోచనలో పడినట్టు 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక వ్రాసింది. అమెరికా ప్రయోజనాల దృష్ట్యా సమితికి ఇలం చేకూర్చడం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నట్టు ఈ పత్రిక పేర్కొంది.

వయోజన విద్యా వారోత్సవాలు

బోధన్, సెప్టెంబర్ 15 :

బోధన్ తాలుకాలోని వివిధ గ్రామాలలో శక్కరనగర్ మధుమాలంత డిగ్రీ కళాశాల విద్యార్థులు వయోజన విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. రాకాసి పేటలో వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కె. సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నిరక్షర్యా రామంలో విద్యా దీపాన్ని వెలిగించి, వారికి వారి కుటుంబ సభ్యులకు పిల్లలానాన్ని అందించడంలో కళాశాల విద్యార్థులు కృషి చేయాలని అయిన అన్నారు.

ఎరాజాపల్లి, తదితర గ్రామాలలో నిర్వహించిన వారోత్సవాలలో కళాశాల లెక్చరర్లు శ్రీ పై. కృష్ణమూర్తి, శ్రీ బి. గంగాధర్, వయోజన విద్య కార్యక్రమ అధికారి శ్రీ టి. ఎన్. వెంకట సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. విద్యార్థులు వయోజన విద్యా ప్రాముఖ్యత తెలియచేసే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. (కం)

విద్యార్థి సంఘాలకు చంద్రబాబు అభినందన

హైదరాబాదు, సెప్టెంబరు 15:

బి.సి. రిజర్వేషన్లు పెంచుదలపై ఏర్పడిన భిన్నాభిప్రాయాలతో జరిగిన ఉద్యమాన్ని ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణ సమితి నాయకులు ఆంధ్రప్రదేశ్ సమన్వయ సంగ్రామ పరిషత్ నాయకులు విరమించి సుస్థిరమైన రిజర్వేషన్లు సమస్యపై హేతుబద్ధమైన పరిశీలనకు తదుపరి ఒక కొత్త కమిషను ద్వారా సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి ప్రభుత్వంతో, సామరస్య ధోరణితో ఒక అభినందనీయమైన అవగాహనకు వచ్చినందుకు ప్రత్యేకించి ఈ విద్యా సంవత్సరానికి అవాంతరం ఏర్పడకుండా సమయోచిత నిర్ణయాలు తీసుకున్నందుకు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రబాబునాయుడు ఉభయ విద్యార్థి సంఘాలను ఎంతో అభినందించారు.

అంశికాక ఆంధ్రప్రదేశ్‌లోని విద్యా ప్రమాణాలకు జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక స్థానం వుందని అట్టి ప్రత్యేకతను మరింతగా ద్విగుణీకృతం చేయడానికి విద్యార్థులందరూ దీక్షతో కృషి చేయాలని అయిన కోరారు.

తదుపరి శ్రీవిశ్వనాథ శ్రీకృష్ణదేవ

విశ్వనాథ సత్యనారాయణ జయంతి

హైదరాబాద్, సెప్టెంబరు 15 :

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ 92వ జయంత్యుత్సవం శ్రీ కృష్ణ దేవ రాయాంధ్ర భాషానిలయంలో జరిగింది. సభాధ్యక్షుడు శ్రీ దివాకర్ల వెంకటావధాని. సత్యనారాయణ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. తమ గురువుగారి జన్మదిన వేడుక జరుపుకోవడం చాలా సంతోషదాయకమని అయిన అన్నారు. సంస్కృతంలో, తెలుగులో అయిన చేపట్టిన సాహిత్య ప్రక్రియ లేదంటూ, రామాయణం ఎంతో సుందర శైలితో సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా వ్రాసిన ఘనత సత్యనారాయణదేవని అయిన అన్నారు. ప్రతిభ, ప్రవృత్తి, అభ్యాసం మహాకవులకు మాత్రమే ఉంటాయని ఇవన్నీ జీర్ణించుకొని అవతరించిన గొప్ప మహనీయుడు సత్యనారాయణదేవని అయిన అన్నారు.

శ్రీ సత్యనారాయణ కలం నుండి వెలువడిన అనేక గ్రంథాలలో ముఖ్యమైనది శ్రీమద్రామాయణ, కల్పవృక్షం. వీటి 30 పద్యకావ్యాలు రచించారని, తెలుగు జాతులకేవలం అందచేసి పద్యంతో కూడిన అతి చిన్న గ్రంథమని ఆంధ్ర సాహిత్యంలో అయిన చేపట్టిన కవిత్వం లేదంటూ, కిన్నెరసాని గేయ కవిత్వాన్నిగూడా వివరించారని శ్రీ దివాకర్ల చెప్పారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ దాశరథి ప్రసంగిస్తూ హిందూ సాంప్రదాయాన్ని, సంస్కృతిని మించి మరొకటి లేదని చాటి చెప్పిన కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అని, వారు బహుముఖ ప్రజ్ఞాశాలిగా, అఖిలభారత ఖ్యాతి గడించి జ్ఞానపీఠం అవార్డు గ్రహించారని అన్నారు.

సత్యనారాయణగారు ఎన్నో నాటకాలు నవలలు వ్రాసి గొప్ప ఖ్యాతిని గడించారని, పద్మావతియని ఇతర రచయితలను చిన్నబుచ్చు చూసేవారు కాదని వారిని సోదరభావముతోనూ, ప్రోత్సాహం కల్పించే ఉదారస్వభావం కల్గివున్న గొప్ప మహనీయుడని అయిన అన్నారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గురించి పరిశోధనలు కల్పించి, ప్రచారగ్రంథిక పరిశోధన అయిన రచించిన రామాయణంలో విశదపరి పట్టాన్ని తీసుకొన్నామయితే పరిశోధన శ్రీదాశరథి అన్నారు. వీరి కావ్యలలో మొదటివారు దివాకర్ల వెంకటావధాని కావడం గొప్ప విశేషమని, వీరు ఆంధ్రప్రదేశ్ అస్థాన కవులలో నాల్గవవారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

వక్త రాష్ట్రమైన తమిళనాడులో కవులకు, కళాకారులకు మంచిప్రోత్సాహమిస్తున్నారని. గొప్ప విద్వాంసులు మన రాష్ట్రం ఉన్న ఆస్థాన పదుతులను రద్దుచేసినందుకు కవులకు, కళాకారులకు ప్రోత్సాహం లేదని అయిన అన్నాడు. అమెరికాలో ప్రస్తుతం 18 మంది ఆస్థానకవులున్నారని శ్రీ దాశరథి అన్నాడు.

శ్రీ దాశరథిరచనావ్యాసంలో మధ్య మధ్యన కొన్ని రసవత్తరమైన పద్యాలను పదివి ప్రేక్షకులను అనందంలో ముంచెత్తాడు.

తదుపరి శ్రీవిశ్వనాథ శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ శ్రీ విశ్వనాథసత్యనారాయణ తమ పెద్దనాన్న కావడం అదృష్టంగా భావిస్తున్నానిఅయినప్పటికీ వారు దేశభక్తులు, మంచి కథారచయిత అని, తల్లివారి పరిపాలనకూ ప్రతిరోజు తమ పద్యాలలో తీవ్ర వదనాలంతో ఉద్రేక పూర్వకంగా ప్రసగించే వారని అన్నారు. మన దేశ సంస్కృతి సంస్కారం గొప్పదని చాటిచెప్పిన మహనీయుడని తాను ఎప్పుడు ప్రసంగించినా తెల్లవారికి విడ్డంగా మాట్లాడేవారని, వారిని మన దేశంనుండి బహిష్కరించాలని ఉద్రేక పూర్వకంగా ప్రసంగించేవారని అయిన అన్నారు.

ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, విశ్వనాథ సత్యనారాయణ ప్రతిభను వివరించారు.

కార్యక్రమానికి ప్రముఖులు, కవులు కళాకారులు, కళాసంస్థల హోదారయ్యాడు. విజ్ఞానదీపిక కార్యదర్శి అయ్యదేవర పుడుషోత్తమరావు స్వాగతం పలికారు. [కం]

నేషనల్ ఆర్కివ్స్ అఫ్ ఇండియా స్కూల్ అఫ్ ఆర్కివల్ సడీస్

పుస్తకాలు, వ్రాతప్రతులు మరియు ప్రాచీన దస్తావేజులరక్షణ మరియు భద్రపర్చుటలో ఎనిమిది వారాల పరిమితి గల సర్టిఫికేటు కోర్సు.

